కాలానికి అనుగుణంగా ఆహారం తీసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న సంస్థ ప్రతినిధులు

సైదాబాద్‌: మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహారాన్ని తీసుకుంటూ అందుకు తగ్గట్టుగా శారీరక శ్రమలను కూడా మార్చుకోవాలని నేషనల్‌ ఇనిస్టిట్యూట్‌ ఆఫ్‌ ఇండియన్‌ మెడికల్‌ హెరిటేజ్‌ సంస్థ సీనియర్‌ రీసెర్చ్‌ అధికారి డాక్టర్‌ కె.వైరముత్తు సూచించారు. 7వ రాష్ట్రీయ పోషణ మాసం -2024లో భాగంగా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం గడ్డిఅన్నారంలోని మార్నింగ్‌స్టార్‌ పాఠశాలలో విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. రక్తహీనత సమస్యను ఎలా ఎదుర్కోవాలి.. ఆయుర్వేదం ద్వారా దాని నివారణ కోసం ఎలాంటి పౌష్టికాహారాలు తీసుకోవాలి, మెరుగైన జీవన విధానానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో సంస్థ అసిస్టెంట్‌ డైరెక్టర్‌ జీపీ ప్రసాద్‌, డాక్టర్‌ కె.భార్గవి, లైబ్రేరియన్‌ కె.శ్రీనివాసరావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాల బ్రోచర్‌ విడుదల



బ్రోచర్‌ను విడుదల చేస్తున్న ఏసీపీ కాశిరెడ్డి, లక్ష్మయ్య

వనస్థలిపురం: వనస్థలిపురం సచివాలయనగర్‌లోని పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో అక్టోబరు 4 నుంచి 13 వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రికను సోమవారం విడుదల చేశారు. వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి, ఇన్‌స్పెక్టర్‌ అశోక్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఆలయ చైర్మన్‌ కొలిశెట్టి లక్ష్మయ్య, ఇతర సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరించడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలు, దేవీ నవరాత్రి ఉత్సవాలకు తగిన బందోబస్తు కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, వైస్‌ చైర్మన్లు పాపారావు, సత్తయ్య, కోశాధికారి శ్రీధర్‌, సహాయ కోశాధికారి రామలక్ష్మి, ఆర్గనైజింగ్‌ సెక్రటరీ సాంబశివరావు, సభ్యులు సునీల్‌కుమార్‌గౌడ్‌, వెంకటేశ్వర్‌రావు, రమేష్‌బాబు, అశోక్‌కుమార్‌, సలహాదారులు సూర్యనారాయణ, చంద్రశేఖర్‌రెడ్డి, జయసూర్య, అనూప్‌కుమార్‌ పాల్గొన్నారు.

పార్టీకి పనిచేసిన వారికే చైర్మన్‌ పదవి ఇవ్వాలి



మంత్రి సీతక్కకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మన్సూరాబాద్‌: ఏకలవ్య కార్పొరేషన్‌ చైర్మన్‌ను వెంటనే ప్రకటించాలని ప్రదేశ్‌ ఎరుకల సంఘం నేత, కాంగ్రెస్‌ పార్టీ మన్సూరాబాద్‌ డివిజన్‌ అధ్యక్షుడు బుడ్డ సత్యనారాయణ రాష్ట్ర మంత్రి సీతక్కను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో ఇతర పార్టీల్లో నుంచి వచ్చి చేరిన వలసవాదులకు ఇవ్వొద్దని, కాంగ్రెస్‌ పార్టీలో గత కొన్నేళ్లుగా పనిచేస్తున్న కార్యకర్తలను గుర్తించి కార్పొరేషన్‌ పదవి ఇవ్వాలని డిమాండ్‌ చేశారు. కొంతమంది కార్పొరేషన్‌ పదవీ కోసం పార్టీలో చేరుతున్నారని మంత్రికి వివరించామన్నారు. మంత్రిని కలిసిన వారిలో కృష్ణ, ఎల్లయ్య, రమేష్‌, రాజు, మల్లికార్జున్‌ ఉన్నారు.

బీఆర్‌ఎస్‌ హయాంలో ఉద్యమ కళాకారులకు తీరని అన్యాయం



ఉద్యమకారుల జేఏసీ చైర్మన్‌ సుల్తాన్‌ యాదగిరి

కాచిగూడ: మలిదశ తెలంగాణ ఉద్యమ కళాకారులకు బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని తెలంగాణ ఉద్యమ కారుల జేఏసీ చైర్మన్‌ సుల్తాన్‌ యాదగిరి అన్నారు. ఇప్పటి ప్రభుత్వమైన కనీసం కళాకారులను గుర్తించి ఉద్యోగాలు, పెన్షన్‌ సదుపాయాలు కల్పించాలన్నారు. సోమవారం రాష్ట్ర ఉద్యమ కళాకారుల సమావేశం కాచిగూడలో జరిగింది. ఉద్యమ జేఏసీకి అనుబంధంగా తెలంగాణ ఉద్యమకారుల కళా వేదికను ఈ సందర్భంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఢోలక్‌ యాదగిరి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తుమ్మ ల ప్రఫుల్‌ రాంరెడ్డి, జేఏసీ నేతలు చంద్రన్న, ప్రసాద్‌, అన్వర్‌, రంగారెడ్డి, డప్పుస్వామి తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి



మొబైల్‌ యాప్‌ను ప్రారంభిస్తున్న ఇంద్రసేనా రెడ్డి, హీరో సుమన్‌

మలక్‌పేట: వినియోగదారులకు మెరుగైన సేవలు అందించినప్పుడే ప్రజలు ఆదరిస్తారని త్రిపుర గవర్నర్‌ ఇంద్రసేనారెడ్డి అన్నారు. మలక్‌పేటలోని శుభకరి ఫంక్షన్‌ హాల్లో సోమవారం నిర్వహించిన తిరుమల కో ఆపరేటివ్‌ అర్బన్‌ బ్యాంక్‌ 27వ వార్షికోత్సవ వేడుకలను ఆయన హీరో సుమన్‌ తల్వార్‌, చైర్మన్‌ నంగూరి చంద్రశేఖర్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మొబైల్‌ యాప్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ..చిన్న బ్యాంకుల మీద ఎక్కువ దృష్టి పెడుతూ వినియోగదారులకు చక్కటి సేవలు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌, మల్లికార్జునరావు, దుర్గాప్రసాద్‌, గోపికృష్ణ మానేపల్లి, రామన్న దొర, హరిహర కుమార్‌, బ్యాంక్‌ డైరెక్టర్లు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో కార్పొరేటర్‌ పవన్‌కుమార్‌యాదవ్‌ తదితరులు

పహాడీషరీఫ్‌: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని బడంగ్‌పేట మున్సిపాలిటీ కార్పొరేషన్‌ 12వ డివిజన్‌ కార్పొరేటర్‌ యాతం పవన్‌కుమార్‌ యాదవ్‌ అన్నారు. కార్పొరేషన్‌ పరిధిలోని మామిడిపల్లి రంగ నాయకుల కాలనీలో సోమవారం శంషాబాద్‌ జిమ్స్‌ హోమియోపతిక్‌ మెడికల్‌ కాలేజీ అండ్‌ ఆస్పత్రి ఆధ్వర్యంలో కార్పొరేటర్‌ సహకారంతో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఎన్‌ఎస్‌ఎస్‌ విభాగం సమన్వయకర్త డాక్టర్‌ విరాజ్‌కుమార్‌ పర్యవేక్షణలో స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ, పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటడం, స్వచ్ఛతపై ప్రార్థన నిర్వహించి పారిశుద్ధ్య కార్మికులకు ఉచితంగా వైద్యపరీక్షలు చేసి మందులు అందజేశారు. అనంతరం కార్పొరేటర్‌ మాట్లాడుతూ.. ఇటీవల విషజ్వరాల ప్రబలి ఎంతో మంది ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని దోమల విజృంభణకు తావు లేకుడా ప్రజలందరూ స్వచ్ఛతను పాటించాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్‌ కల్పవల్లి, ఎన్‌ఎస్‌ఎస్‌ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



వరద నీటితో మునిగిపోయిన అల్కాపురి చౌరస్తా





భారీగా పారుతున్న వరద

జోరు వాన.. పారిన వరద

నాగోలు: భారీ వర్షంతో ఎల్‌బీనగర్‌ ప్రాంతంలో రోడ్లు, కాలనీలోకి వరద నీరు రావడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సోమవారం సాయంత్రం సమయంలో ఉద్యోగులు, విద్యార్థులు ఇళ్లకు వెళ్లే సమయంలో భారీ వర్షం కారణంగా వరద ఏరులై పారడంతో నానా ఇబ్బందులు పడుతూ ఇళ్లకు చేరుకున్నారు. నాగోలు, సాయినగర్‌, పనామ చౌరస్తా, చింతల్‌కుంట, దిల్‌సుఖ్‌నగర్‌ కమలానగర్‌, అల్కాపురి, కొత్తపేట శ్రీరామలింగేశ్వరకాలనీ, నాగోలు పరిధిలోని ఆనంద్‌నగర్‌ ప్రాంతంతో వరద నీరు కాలనీలోకి వచ్చింది. అల్కాపురి చౌరస్తా, చింతల్‌కుంట, సాగర్‌ రింగ్‌ సమీపంతోపాటు పలు చోట్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. అల్కాపురి చౌరస్తాలో భారీగా నీరు చేరడంతో చెరువును తలపించింది. అప్రమత్తమైన జీహెచ్‌ఎంసీ స్పందించి రోడ్లపై చేరిన వరదను సాఫీగా పారేలా చర్యలు చేపట్టారు.

దిల్‌సుఖ్‌నగర్‌: మలక్‌పేట్‌జోన్‌ పరిధిలోని పలు ప్రాంతాలు జలమయంగా మారాయి. దిల్‌సుఖ్‌నగర్‌,మలక్‌పేట్‌, అక్బర్‌బాగ్‌, ఓల్డ్‌ మలక్‌పేట్‌, మున్సిపల్‌ కాలనీ, పద్మనగర్‌, కాలడేర, మలక్‌పేట్‌ రైల్వే బ్రిడ్జి, అజంపుర, సైదాబాద్‌, సరూర్‌నగర్‌, ఆర్‌కేపురం, ఐఎస్‌సదన్‌ తదితర ప్రాంతాల్లోని కాలనీలు, బస్తీలు జలమయంగా మారాయి. మలక్‌పేట్‌, నల్గొండ క్రాస్‌రోడ్డు, సైదాబాద్‌, సరూర్‌నగర్‌, ఆర్‌కేపురం తదిర ప్రాంతాల్లో ట్రాఫిక్‌ జాం కావడంతో వాహనాలు స్తంభించిపోయాయి.



ఎల్‌బీనగర్‌ ఉప్పల్‌ రోడ్డు మీదకు చేరిన నీరు



చంపాపేట ఎస్‌జీఆర్‌ కాలనీలో చేరిన నీరు



నాగోలు సాయినగర్‌ చౌరస్తా వద్ద..



చింతలకుంట అభ్యుదయనగర్‌లో ..

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్‌/వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరల వివరాలు.. టమాట రూ. 43, వంకాయ రూ. 35, బెండ రూ. 35, పచ్చిమిర్చి రూ. 18–28, కాకర రూ. 45, బీర రూ. 45, క్యాబేజి రూ. 23, ఫ్రెంచి బీన్స్‌ రూ. 60, క్యారెట్‌ రూ. 43, దొండ రూ. 40, చిక్కుడు రూ. 35–70, గోకర రూ. 40, బీట్‌రూట్‌ రూ. 25, క్యాప్సికం రూ. 65, ఆలు రూ. 40, దోస రూ. 23, సొర రూ. 17, పొట్ల రూ. 18, ఉల్లిగడ్డ రూ. 54, చామగడ్డ రూ. 35.ఈ ధరలు మంగళవారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నాగోలు: ఉరేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నాగోలు పోలీస్‌ స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. కొమురం భీమ్‌ జిల్లా, ఆసిఫాబాద్‌కు చెందిన పాడిశెట్టి శ్రీనివాస్‌(49) సునీత భార్యాభర్తలు. గత కొంత కాలం క్రితం బతుకుతెరువు కోసం నగరానికి వచ్చి నాగోలు సాయినగర్‌ కాలనీలో పిల్లలతో కలిసి ఉంటున్నారు. శ్రీనివాస్‌ ఓ ప్రైవేట్‌ ఉద్యోగం చేస్తున్నాడు. ఆదివారం రాత్రి శ్రీనివాస్‌ బెడ్రూమ్‌లోకి వెళ్లి లాక్‌ వేసుకున్నాడు. భార్య డోర్‌ కొట్టగా తీయకపోవడంతో స్థానికుల సహాయంలో పగలగొట్టి చూడగా చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఉన్నాడు.హుటాహుటిన కామినేని ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. శ్రీనివాస్‌ అనారోగ్య కారణాలతో బాధపడుతూ గత కొన్ని రోజులుగా మద్యానికి బానిసై ఆత్మహత్య చేసుకున్నాడని భార్య సునీత ఫిర్యాదులో పేర్కొంది.

జూదం ఆడుతున్న ఆరుగురి రిమాండ్‌

హస్తినాపురం: మహిళా మండలి కమ్యూనిటీ హాల్లో పేకాట ఆడుతున్న వ్యక్తులను రిమాండ్‌కు తరలించిన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌ పరిధిలోని సాహెబ్‌నగర్‌ కాలనీలోని మహిళా మండలి కమ్యూనిటీ హాల్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పోలీసులు ఆదివారం రాత్రి దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి



చైతన్యపురి: గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన చైతన్యపురి పోలీస్‌ స్టేషన్‌ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ భద్రయ్య వివరాల ప్రకారం.. ప్రభాత్‌నగర్‌లోని పాత వికలాంగుల భవనం వద్ద సోమవారం గుర్తుతెలియని వ్యక్తి మృతి చెంది ఉన్నట్లు స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా మృతుడి ఛాతీపై కాలిన గీతలు ఉన్నాయి. విద్యుత్‌ షాక్‌తో మృతి చెంది ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. మృతుడి వయసు 40 ఏళ్లు ఉంటుందని, చైతన్యపురి మెట్రో స్టేషన్‌ వద్ద భిక్షాటన చేసేవాడని స్థానికులు పేర్కొన్నారు.

గడ్డి అన్నారం మార్కెటింగ్‌ డైరెక్టర్‌గా రఘుపతిరెడ్డి

ఉప్పల్‌: ఉప్పల్‌కు చెందిన కాంగ్రెస్‌ సీనియర్‌ నేత చెన్‌రెడ్డి రఘుపతిరెడ్డి గడ్డి అన్నారం మార్కెటింగ్‌ చైర్మన్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా సోమవారం సీఎం ముఖ్య సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ మార్కెట్‌ అభివృద్ధికి తనవంతు కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. తనకు సహకరించిన నేతలకు కృతజ్ఞతలు చెప్పారు.

బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్‌ అభియాన్‌



కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

వనస్థలిపురం: స్వచ్ఛ భారత్‌ అభియాన్‌ కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి అర్బన్‌ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వనస్థలిపురంలోని జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల ఆవరణలో శుభ్రం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్క విద్యార్థి తమ అమ్మ పేరిట ఒక మొక్క నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రవిందర్‌గౌడ్‌, శ్రీనివాస్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, అంజన్‌కుమార్‌గౌడ్‌, టి.విజయ్‌కుమార్‌, క్రాంతిగౌడ్‌, నరసింహారావు, రామాంజనేయులు, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు, నోట్‌ బుక్స్‌ పంపిణీ



స్కాలర్‌షిప్‌ చెక్కులను అందజేస్తున్న దృశ్యం

లింగోజిగూడ: అపన్న హస్తం ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో కర్మన్‌ఘాట్‌లోని శ్రీలక్ష్మీ కన్వెన్షన్‌లో సోమవారం నిరుపేద కుటుంబలకు కుట్టు మిషన్లు, చీరలు, విద్యార్థులకు నోట్‌ బుక్స్‌, స్కాలర్‌షిప్‌లను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రచార కమిటీ కోకన్వీనర్‌ శ్రీనివాస్‌ గుప్తా మాట్లాడుతూ.. అపన్న హస్తం ఫౌండేషన్‌ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రజినీకాంత్‌, ఉపేందర్‌, రాజ్యలక్ష్మీ, కటకం శ్రీనివాస్‌, నరేష్‌గుప్తా, శ్రీధర్‌ పాల్గొన్నారు.

ప్రజావాణిలో రెండు ఫిర్యాదులు



ఫిర్యాదు స్వీకరిస్తున్న డీసీ యాదయ్య

లింగోజిగూడ: హయత్‌నగర్‌ సర్కిల్‌ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో టౌన్‌ ప్లానింగ్‌పై రెండు ఫిర్యాదుల వచ్చినట్లు డీసీ తిప్పర్తి యాదయ్య తెలిపారు.ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై అధికారులతో కలిసి పరిశీలించి చర్యలు తీసుకుంటామని డీసీ వెల్లడించారు.

రూ.2.90 లక్షలతో అభివృద్ధి పనులు



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్‌ గీత, అధికారులు

ఉప్పల్‌: ఉప్పల్‌ సర్కిల్‌ పరిధిలోని చిలుకానగర్‌ డివిజన్‌ పరిధిలోని పలు ప్రాంతాల్లో సీఆర్‌ఎంపీ నిధులు రూ. 2.90 లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఉప్పల్‌ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్‌ బన్నాల గీతాప్రవీణ్‌ ముదిరాజ్‌తో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. చిలుకానగర్‌ డివిజన్‌ కల్యాణపురి ప్రధాన రహదారి నుంచి టీచర్స్‌ కాలనీ వరకు దాదాపుగా 1.5 కిలో మీటర్ల సీసీరోడ్డును వేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. డివిజన్‌ పరిధిలో చేపట్టిన పలు అంతర్గత రోడ్లు, శ్మశానవాటిక కాంపౌండ్‌ వాల్‌ నిర్మాణం లాంటి వాటికి కూడా శంకుస్థాపన చేశారు. దశలవారీగా నియోజకవర్గం పరిధిలో అన్ని ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సీసీరోడ్లతో పాటు సీవరేజ్‌ లైన్లు, తాగునీటి సరఫరా తదితర అంశాలకు ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు. ఈఈ నాగేందర్‌, ఏఈ రాజ్‌కుమార్‌, బీఆర్‌ఎస్‌ నేత బన్నాల ప్రవీణ్‌ , బాల్‌రెడ్డి, విభి నర్సింహా, జల్లీ మోహన్‌, పల్లె నర్సింగ్‌రావు, జగన్‌, మాన శేఖర్‌, పిట్టల నరేష్‌, బాల్‌రెడ్డి, రామాంజనేయులు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు



మహేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న సామ రమణారెడ్డి

చంపాపేట: మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం చంపాపేట డివిజన్‌ మాజీ కార్పొరేటర్‌ సామ రమణారెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మహేందర్‌రెడ్డిని గజమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెంటయ్యగౌడ్‌, సత్యనారాయణ, భానుప్రకాష్‌రెడ్డి, సంజీవరెడ్డి, డేరింగుల కృష్ణ, అన్నుభాయి, లక్ష్మీనారాయణ, ఖాదర్‌, చిరంజీవి, ఐలేష్‌యాదవ్‌, జమీల్‌ పాల్గొన్నారు.

రోడ్డు పనులు పూర్తయ్యేలా చూడండి

ఎమ్మెల్యే సబితారెడ్డికి స్థానికుల వినతి



పహాడీషరీఫ్‌: జల్‌పల్లి మున్సిపాలిటీలోని శ్రీరాంకాలనీ 19వ వార్డులో గతంలో శంకుస్థాపన చేసిన రహదారుల పనులను వెంటనే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని స్థానిక కౌన్సిలర్‌ పల్లపు శంకర్‌ కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన స్థానికులతో కలిసి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కలిసి సమస్యను విన్నవించారు. 19వ వార్డులో రూ.50 లక్షల వ్యయంతో ఆరు రహదారులకు గతంలో శంకుస్థాపన చేశారని, ఇందులో మూడు రోడ్లను తవ్వి కంకర పరిచారని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత కాంట్రాక్టర్‌ మాత్రం ప్రస్తుతం ఆ పనులపై నిర్లక్ష్యం వహించడంతో కంకర పరిచిన రహదారులపై రాకపోకలు సాగించలేక స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ విషయమై స్పందించిన ఆమె వెంటనే మున్సిపల్‌ డీఈకి ఫోన్‌ చేసి వారంలో పనులు ప్రారంభించాలని ఆదేశించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆరు రోడ్లు పూర్తయితే వార్డులో 80శాతం మేర రోడ్లు అభివృద్ధి చెందినట్టేనని తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు బాబు, మారుతీ, ఆవుల రవి, శంకర్‌, శ్రీకాంత్‌, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌తో టీజీవో ప్రతినిధుల భేటీ



సాక్షి, సిటీబ్యూరో: మేడ్చల్‌–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌ కార్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్‌ గౌతమ్‌ను నూతనంగా ఎన్నికైన జిల్లా టీజీవో అసోసియేషన్‌ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో అధికారులు, ఉద్యోగులకు సంబంధించిన పలు సమస్యలను కలెక్టర్‌ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా అర్హులైన పేద ప్రజలకు సర్కారు పంపిణీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు వారి దరికి చేర్చేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కలెక్టర్‌ గౌతమ్‌ను కలిసిన వారిలో టీజీవో అసోసియేషన్‌ జిల్లా అధ్యక్షుడు బి.వినోద్‌కుమార్‌, కార్యదర్శి, డాక్టర్‌ కురుమూర్తి, అసోసియేషన్‌ జిల్లా ఆఫీస్‌ బేరర్లు, కమిటీ సభ్యులు వెంకటేశం, విజయ కుమారి, డి.రవీందర్‌, ఎం.రఘునందన్‌ గౌడ్‌, విష్ణువర్ధన్‌రావు, అర్చన, ఆనందరావు, కరుణాకర్‌రెడ్డి, రమేష్‌, సత్యనారాయణ, సాయికృష్ణ, నాగమణి, శంకరయ్య, శ్యామల, నాయుడు, స్వాతి, డాలి పాల్గొన్నారు.